KAMINENI
HOSPITALS
Dedicated to life... for life

సూర్య

# ఐపాడ్ నావిగేషన్ ద్వారా శస్త్రచికిత్సలు



హైదరాబాద్: సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను మరింత సమర్థ వంతమైన ఫలితాలు వచ్చేలా మార్చింది. దక్షిణ భారతావనిలో మొట్టమొదటిసారిగా ఐ అసెట్ (ఐపాడ్ నావిగేషన్) పరికరం ఆధారంగా చికిత్స చేసిన ఘనత కామినేని హాస్పిటల్‌కు లభించింది. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నీలం వెంకట రమణా రెడ్డి ఈ శస్త్రచికిత్సను విజయ వంతంగా నిర్వహించి ఆ వివరాలను మీడి యాకు వివరించారు. కీళ్ల వ్యాధితో బాధపడుతున్న 67 సంవత్సరాల మహిళకు ఐ అసెట్ అనే కంప్యూటర్ సహాయంతో స్టీరియోటాక్సిల్ సర్జికల్ పరికరం ద్వారా స్థూల వైకల్యాన్ని సరిచేశామని వివరించారు. దీని ద్వారా ఎముకలను ఖచ్చితమైన పరిణామంలో కట్ చేసే వీలు కలుగుతుందని సమీప భవిష్యత్‌లో ఈ పరికరం వైద్యులకు ఉత్తమ సహాయకారిగా వుంటుందని తెలిపారు.

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, VISAKHAPATNAM, VIJAYAWADA, WARANGAL & TIRUPATI
THE HANS INDIA

# Successful knee surgery using iPad

For the first time in South India, a unique total knee replacement surgery was successful performed using I-Assist (i-pad Navigation) at Kamineni Hospitals. The high-end computer based technology, according to Dr Neelam V Ramana Reddy, had helped a 67-year-old Noorbanu Lallani, who was suffering from osteoarthritis and thigh deformity, to walk well. Speaking on this occasion, Dr Ramana Reddy said, they decided to apply the computer aided advanced method I-Assist navigation as it has multiple advantages. This technology helps in reducing the complications and performs the surgery with greater accuracy. While there is no blood loss in this method, it also helps in accurate cutting of the bone and providing perfect alignment and placing of implants in preferred position, he said. Twelve days after the surgery was performed Noorabanu said that she was now able to walk better. She said, "At first I feared so much about this surgery. But after the operation I felt so comfortable. I am not having any kind of knee pain." She said she is now able to bend the knee easily. Noorbanu had come from Nanded in Maharashtra to get the surgery done.

KAMINENI
HOSPITALS
*Dedicated to life... for life*

INDIA'S LARGEST CIRCULATED URDU DAILY

روزنامہ **منصف** حیدرآباد

THE MUNSIF DAILY, HYDERABAD, A.P.
www.munsifdaily.com (www.epaper.munsifdaily.com)

# کامینینی ہاسپٹل میں مکمل تبدیلی گھٹنہ کا کامیاب علاج

حیدرآباد 30/اکٹوبر (پریس نوٹ) کامینینی ہاسپٹلس میں مکمل تبدیلی گھٹنہ کا کامیاب علاج ہے۔ ہاسپٹلس میں مکمل گھٹنہ تبدیلی کے لئے عصری ٹکنالوجی کی تمام سہولتیں دستیاب ہیں۔ کامینینی ہاسپٹلس کنگ کوٹھی حیدرآباد میں سینئر کنسلٹنٹ برائے تبدیلی جوڑ ڈاکٹر وی نیلم وی رمنا ریڈی نے اخباری نمائندوں سے بات چیت کی۔ انہوں نے ہاسپٹل میں جدید آلات وٹکنالوجی iASSIST (آئی پیاڈ نیوی گیشن) طریقہ سرجری کے ذریعہ گھٹنہ کی مکمل تبدیلی کامیابی کے ساتھ انجام دی۔ ہاسپٹل سے 67 سالہ ایک خاتون جو کولہے اور گھٹنے کے امراض سے متاثرہ تھی' مریضہ کا گھٹنہ مکمل ناکام ہو چکا تھا رجوع ہوئی تھی جب کہ مریضہ کے گھٹنے کو مکمل طور پر تبدیل کردیا گیا۔ خاتون مریض کی ران کی ہڈی میں فریکچر بھی تھا جب کہ ان حالات میں گھٹنے کی تبدیلی ممکن نہیں تھی تاہم علاج اور ماہرانہ دیکھ بھال اور عصری ٹکنالوجی کے استعمال کے ذریعہ ناممکن کو ممکن میں تبدیل کردیا گیا۔ اس طرح سے جنوبی ہندستان میں کامینینی ہاسپٹلس کو پہلا مقام حاصل ہے جو اس طریقہ سرجری کو اپناتے ہوئے کامیاب علاج انجام دیتا ہے۔ انہوں نے مریضہ کو ذرائع ابلاغ کے نمائندوں کے سامنے بھی پیش کیا اور کہا کہ اب وہ تیزی سے روبہ صحت ہورہی ہیں۔ نیا طریقہ سرجری ایک انقلابی نظام ہے جس پر مصارف بھی کم عائد ہوتے ہیں۔



KAMINENI HOSPITALS
*Dedicated to life... for life*

# సాక్షి

## 67 ఏళ్ల వృద్ధురాలికి మోకాలు మార్పిడి శస్త్రచికిత్స

సాక్షి, సిటీబ్యూరో: దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కింగ్‌కోఠిలోని కామినేని ఆస్పత్రి వైద్యులు ఐ అసిస్ట్(ఐప్యాడ్ నావిగేషన్) సాంకేతిక పరిజ్ఞానంతో 67 ఏళ్ల వృద్ధురాలికి మోకాలు కీళ్లమార్పిడి శస్త్రచికిత్సను చేశారు. ప్రస్తుతం ఆమె కోలుకున్నట్లు డాక్టర్ నీలం వెంకటరమణారెడ్డి తెలిపారు. కొంతకాలంగా వృద్ధాప్యపు కీళ్లవ్యాధి, తొడ ఎముక వైకల్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి ఈ వయసులో సంప్రదాయ పద్ధతిలో శస్త్రచికిత్స చేయడం సాధ్యం కాదని, ఆమెకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మోకాలు కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా చేశామని డాక్టర్ వెంకటరమణారెడ్డి చెప్పారు.



ఆపరేషన్ చేయించుకున్న రోగిని మీడియాకు చూపిస్తున్న డాక్టర్ వెంకటరమణారెడ్డి

KAMINENI HOSPITALS
*Dedicated to life... for life*

ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH

# కామినేని ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో మోకాలు మార్పిడి

హైదరాబాద్, న్యూస్‌టుడే: కామినేని ఆసుపత్రి(కింగ్‌కోఠి) వైద్యులు నీలం వెంకటరమణారెడ్డి తన బృందంతో కలిసి దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా 'ఐ-అసిస్ట్' (ఐ పోడ్ నావిగేషన్) పరికరంతో 67 ఏళ్ల నూర్‌భాను అనే వృద్ధురాలికి 'మోకాలు మార్పిడి' శస్త్ర చికిత్సను విజయవంతంగా చేశారు. ఆసుపత్రిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నీలం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. శస్త్రచికిత్సకు ముందు నూర్‌భాను కీళ్ల వ్యాధి, తొడ ఎముక వైకల్యంతో బాధపడుతుండే వారని.. దాంతో 'ఐ-అసిస్ట్' (ఐపోడ్ నావిగేషన్) ఆధునాతనమైన పరికరంతో మోకాలు మార్పిడి చేశామని తెలిపారు. శస్త్ర చికిత్స నిర్వహించిన మరుసటి రోజు నుంచే ఆమె నడిచిందన్నారు.



చికిత్స వివరాలను వెల్లడిస్తున్న వెంకటరమణా రెడ్డి, చిత్రంలో నూర్‌భాను

KAMINENI HOSPITALS
*Dedicated to life... for life*


అక్షర సత్యాల బాట... అచ్చ తెలంగాణ బావుటా

# నమస్తే తెలంగాణ

మన పత్రిక మన ఆత్మగౌరవం




వివరాలు తెలుపుతున్న డాక్టర్ నీలం వెంకటరమణారెడ్డి

## అరుదైన శస్త్ర చికిత్స

అబిడ్స్: దక్షిణ భారతదేశంలోనే మొదటిసారిగా అరుదైన శస్త్ర చికిత్సను కింగ్‌కోఠి కామినేని ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నీలం వెంకటరమణారెడ్డి చేశారు. నూర్‌బాను అనే(67) మహిలకు రెండు మోకాలి చిప్పలు అరిగిపోయాయి. దీంతో ఆమె కామినేని ఆస్పత్రి వైద్యులను సంప్రదించగా.. డాక్టర్ నీలం వెంకటరమణారెడ్డి ఐప్యాడ్ నావిగేషన్ అనే పరికరాన్ని ఆమె ఎడమ కాలి మోకాలికి అమర్చారు. శస్త్ర చికిత్స విజయవంతంగా ముగిసిందని, చికిత్స చేసిన రోజు నుంచే ఆమె నడుస్తున్నట్టు తెలిపారు. ఐ అసిస్ట్ అనే కంప్యూటర్ సహాయంతో నడిచే స్టీరియోటాక్సిక్ సర్జికల్ పరికరం సర్జన్‌లకు స్థూల వైకల్యం సరిచేయుట, నిర్దిష్ట స్థానంలో ఇంప్లాంట్‌లను చేరవేసి సర్జరీని సఫలీకృతం చేస్తుందన్నారు.

KAMINENI HOSPITALS
Dedicated to life... for life

THE HINDU

# New device for total knee surgery at Kamineni

Staff Reporter

**HYDERABAD:** Surgeons at Kamineni Hospitals in a press release on Tuesday claimed that they have successfully used a new device, iASSIST Knee, to conduct total knee replacement surgery on a 67-year-old patient.

According to the hospital's senior joint replacement consultant, Dr. Neelam V Ramana Reddy, the new device improves accuracy, reduces complications and allows surgeons to focus in correcting deformities while taking up knee replacement surgeries.

The tool comprises of a tablet like computer which guides the surgeons to take up accurate bone cuts and place the implants at the desired position in a precise manner, he added.

KAMINENI HOSPITALS
*Dedicated to life... for life*

# సాక్షి

## విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స

అఫ్జల్‌గంజ్, న్యూస్‌లైన్: దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా మోకాలి మార్పిడి పరికరం ద్వారా కామినేని ఆసుపత్రి వైద్యులు ఓ వృద్ధురాలికి విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించారు. మంగళవారం కింగ్‌కోఠిలోని కామినేని ఆసుపత్రిలో శస్త్రచికత్స వివరాలను ఆర్థో వైద్యనిపుణులు డాక్టర్ నీలం వెంకటరమణారావు వివరించారు. నగరానికి చెందిన 67 ఏళ్ల వృద్ధురాలు కీళ్లవ్యాధి, తొడ ఎముకల వైకల్యంతో బాధపడుతుండేదని.. అధునాతన ఐఅసిస్ట్ పరికరంతో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. శస్త్రచికత్స నిర్వహించిన మరుసటి రోజు నుంచే ఆమె నడవడం ప్రారంభించిందన్నారు.

KAMINENI HOSPITALS
*Dedicated to life... for life*

# ఆంధ్రజ్యోతి

## సాంకేతిక పరిజ్ఞానంతో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స

### కామినేని వైద్యుడు వెంటకరమణారెడ్డి

ఆబిడ్స్ : వైద్య రంగంలో వస్తున్న ఆధునిక 'సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నామని కామినేని వైద్యుడు నీలం వెంటకరమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కింగ్‌కోఠి లోని కామినేని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కీళ్ల వ్యాధి, తొడెముక వైకల్యంతో బాధపడుతున్న 67 ఏళ్ల మహిళకు అధునాతన పరికరం ఐ అసిస్ట్‌తో శస్త్రచికిత్స నిర్వహించామని తెలిపారు. చికిత్స అనంతరం ఆమె ఎముకలు అనుసంధానం అయ్యాయని మరుసటి రోజు నుంచి నడుస్తున్నారని తెలిపారు. ఈ సరికొత్త టెక్నాలజీ గురించి మాట్లాడుతూ ఐ అసిస్ట్ అనే కంప్యూటర్ సహాయంతో నడిచే స్టీరియోటాక్సిక్ సర్జికల్ పరికరమని ఆయన వివరించారు.

KAMINENI HOSPITALS
Dedicated to life... for life

ఆంధ్రభూమి

# అత్యాధునిక పరికరంతో తొలిసారి మోకాలు మార్పిడి

ముషీరాబాద్, అక్టోబర్ 29: వైద్యరంగంలో వస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరంతో కామినేని ఆసుపత్రి వైద్య బృందం దక్షిణ భారతదేశంలో తొలిసారిగా మోకాలు మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఐ అసిస్ట్ (ఐపాడ్ నావిగేషన్) పరికరంతో 67 ఏళ్ల వృద్ధ మహిళకు నిర్వహించిన చికిత్స వివరాలను కింగ్‌కోఠి ఆసుపత్రిలో మంగళవారం విలేఖరుల సమావేశంలో డా. నీలం వెంకట రమణారెడ్డి వెల్లడించారు. వృద్ధాప్య కీళ్లవ్యాధి, తొడ ఎముక వైకల్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళకు సాంప్రదాయ మోకాలి మార్పిడి విధానంతో వైద్యం చేయలేమని శస్త్రచికిత్సకు ముందు వైద్యులు చెప్పారన్నారు. ఈ సరికొత్త టెక్నాలజీ పరికరం కంప్యూటర్ సహాయంతో నడిచే స్టీరియోటాక్సిక్ సర్జికల్ పరికరం శస్త్ర వైద్యులకు స్థూల వైకల్యం సరిచేయడంలో, నిర్దిష్ట స్థానంలో ఇంప్లాంట్‌లను చేరవేసి చికిత్సను సఫలీకృతం చేస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలో అత్యాధునిక పరికరాలను తొలిసారిగా వాడి హెల్త్‌కేర్ రంగంలో అగ్రగామిగా నిలిచి రోగులకు నాణ్యమైన వైద్యం అందించిందన్నారు.